న్యాయం కోసం ఎక్కడికైనా వెళ్తాం : చందన్‌వెళ్లి భూనిర్వాసితులు

న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న చందన్‌వెళ్లి భూనిర్వాసితులు

షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త : తమకు న్యాయం జరిగే వరకు ఎక్కడికైనా వెళ్తామని, ఢిల్లీ పెద్దలను కలిసేందుకు సైతం వెనుకాడబోమని చందన్‌వెళ్లి భూనిర్వాసితులు తెలిపారు. గురువారం చందన్‌దెల్లి భూనిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. తమకు రాష్ట్ర నాయకులు న్యాయం చేసేలా లేరని మరోమారు ఢిల్లీలోని మంత్రులను కలిసి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. ఈకార్యక్రమంలో చందన్‌వెళ్లి, హైతాబాద్ భూనిర్వాసితులు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

వ్యాపారంలో నష్టం వచ్చిందని భార్యభర్తలు బలవన్మరణం

మొయినాబాద్ ఆగస్టు 4, ప్రభాతవార్త : వ్యాపారంలో నష్టాలు చవిచూసాయని శివారంపాల్లికి చెందిన భార్యభర్తలు బలన్మరణం చేసుకున్న సంఘటన మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోల్కట్ట గ్రామ పరిధిలోని అడవి ప్రాంతంలో నాజేష్ (45) ఖుష్బూ (40) ఇద్దరు భార్య భర్తలు బుదవారం పురుగుల మందు త్రాగి చనిపోయారని తెలిపారు. భార్య,భర్తలు ఇద్దరు ఎన్‌పిఎ కాలని శివరాంపల్లిలో ఉంటు ఆయిల్ వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారని ఆయిల్ వ్యాపారంలో నష్టం రావడంతో, అప్పులు ఎక్కువ కావడంతో అప్పుల బాధ తాలలేక చనిపోతున్నట్లు సుసైట్‌నోట్‌లో రాసారని అన్నారు, వారు షిఫ్ట్ డిజైర్ కారు టిఎస్07 యూఎచ్.0534లో అక్కడికి వచ్చి పురుగుల మందు తాగి తన స్నేహితుడైన బజరంగ్‌కు వాట్సాప్‌లో లోకేషన్ షేర్ చేసి తాము చనిపోతున్నట్లుగా చెప్పడంతో అతను అట్టి లోకేషన్‌కు వచ్చి చూడగా వారు అప్పటికి పురుగుల మందు తాగి చనిపోయి ఉన్నారు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పల్లె ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పొంగిపోర్లుతున్న చెరువులను, వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే

వాగులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

షాద్‌నగర్, ఆగస్టు 4, (ప్రభాతవార్త) : నియోజకవర్గ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు పొంగిపోరులుతున్నాయని, పల్లె ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి, దేవుని పల్లి, చించోడ్ గ్రామాల్లో వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గురువారం వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా పల్లెల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో ఎవరు ఉండకుండా చూసుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, వైఎస్ చైర్మన్ నటరాజన్, అయ్యవారిపల్లి సర్పంచి లక్ష్మీ రమేష్, దేవుని పల్లి,చించోడ్ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితర టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

అయ్యవారిపల్లి వాగుపై వంతెన నిర్మాణానికి ఎమ్మల్యే హామీ

వర్షాలు కురిసిన ప్రతిసారి గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని విద్యార్థులు, గ్రామస్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అయ్యవారిపల్లి వాగుపై వంతెన నిర్మిస్తే అందరీ ఇబ్బందులు తీరుతాయని గ్రామ సర్పంచ్ లక్ష్మీరమేష్ కోరారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గురువారం వాగును పరిశీలించడానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెళ్లడంతో గ్రామస్థులు, యువకులు, పెద్దలతో కలిసి సర్పంచి లక్ష్మీ రమేష్ మరోసారి వంతెన గురించి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపీపీ ఖాజా ఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె కవిత నారాయణ, అయ్యవారిపల్లి గ్రామ టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, అంజన్‌రెడ్డి, పి.నర్సింలు, గోటిక గోపాల్‌రెడ్డి, నర్సింలు, పురుషోత్తంరెడ్డి, జి.నర్సింలు, బి.కుమార్, పి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో పెరిగిన భూగర్భ జలమట్టం

-జిల్లాలో 129శాతం అదనంగా వర్షపాతం నమోదు
-జూన్ కన్నా జులైలోనే అధిక వర్షపాతం
-మేడ్చల్ జిల్లా భూగర్భజల అధికారి రేవతి వెల్లడి
- నిండికుండలా శామీర్‌పేట పెద్ద చెరువు

కురుస్తున్న భారీ వర్షాలతో శామీర్‌పేట పెద్ద చెరువు దాదాపుగా నిండి నేడో,రేపో అలుగులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4, ప్రభాతవార్త జిల్లాలో గత ఏడాది వర్షాకాలం కన్నా ఈ సారి వర్షాకాలంలో ముందుగానే జూన్, జులై నెలలోపే అధికంగ వర్షాలు కురిసి చెరువు,కుంటల్లోకి కొత్త నీరు చేరింది. అయితే శామీర్‌పేట పెద్ద చెరువు నిండినట్లుగా చెప్పవచ్చు. ఈ పెద్ద చెరువు నిండి అలుగులు వెళ్లటానికి కేవలం ఒక అడుగు లోపే ఉండటంతో ఇక నేడో, రేపో చెరువు అలుగులు వెళ్లటానికి అవకాశం ఉందని చెప్పవచ్చు. ఈ పెద్ద చెరువు పరిమాణం 33అడుగులు కాగా 32.5అడుగులకు నీరు చేరింది. పెద్ద ఎత్తున కొత్తనీరు మేడ్చల్ వైపున నుంచి వర్షం నీరు వస్తుంది. జిల్లాలో కొన్ని చెరువులు నిండగా, మరి కొన్ని చెరువులు,కుంటలు నిండటానికి సమీపించాయి. గురువారం మధ్యాహ్నం కూడ జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ప్రతి రోజు ఏదో ఓ సమయంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురుస్తూనే ఉంది. జిల్లాలో అధికంగ వర్షపాతం కూడ నమోదు జరిగింది. భూగర్భ జలాలు కూడ అధికంగా పెరిగాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ కరుస్తున్న భారీ వర్షాలతో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగింది. సాదారణ వర్షపాతం కన్నా 129శాతం అధికంగ నమోదు అయినట్లు సంబంధిత భూగర్భ జల సంబంధిత అధికారులు పేర్కొన్నారు. భూగర్భ జలమట్టం జులై 2022 నెలలో 7.73మీ.నమోదు జరిగింది. గత సంవత్సరం జులై 2021లో 7.43మీ.నమోదు కాగా, 0.31మీ.తక్కువగా నమోదు అయింది. అదే విధంగ జూన్ 2022మాసం పరిశీలిస్తే 11.28మీ.లు నమోదు కాగా అదనంగ 3.55మీ.లు. భూగర్భ జల మట్టములు పెరిగినట్లు తెలిపారు. మొత్తంలో వర్షపాతం సాధారణం కన్నా 129శాతం ఎక్కువగా నమోదు జరిగి భూగర్భ జలమట్టములు పెరిగాయి. జిల్లాలోని 15మండలాల్లో వర్షపాతం భూగర్భ జలమట్టం పెరిగిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్వాల్ మండలంలో గత జూన్‌లో 13.50మీ.లు, జులైలో 10.90మీ.లు నమోదు కాగా అదనంగా 2.6మీ.లు పెరిగింది. బాచుపల్లి మండలంలో జూన్‌లో 5.90మీ., జులైలో 3.79 మీ.లు,అదనంగా 2.11మీ.లు, బాలానగర్ మండలంలో జూన్‌లో 7.99మీ.లు, జులైలో 5.30మీ.లు అదనంగా 2.69మీ.లు, దుండిగల్ మండలంలో జూన్‌లో 23.18మీ.లు, జులైలో 20.04మీ.లు, అదనంగా 3.14మీ.లు భూగర్భ జలమట్టం పెరిగింది. ఘట్‌కేసర్ మండలంలో జూన్‌లో 8.14మీ.లు, జులైలో 7.31మీ.లు, అదనంగా 0.83మీ.లు, కాప్రా మండలంలో జూన్‌లో 7.39మీ.లు, జులైలో 3.14మీ.లు, అదనంగ 4.25మీ.లు నమోదు జరిగింది. కీసర మండలంలో జూన్‌లో 10.54మీ.లు, జులైలో 3.99మీ.లు అదనంగా 6.55మీ.లు, కూకట్‌పల్లి మండలంలో జూన్‌లో 13.66మీ.లు, జులైలో 9.22 మీ.లు, అదనంగా 4.44మీ.లు, మూడుచింతలపల్లి మండలంలో జూన్‌లో 6.70మీ.లు, జులైలో 3.99 మీ.లు, అదనంగా 2.71మీ.లు, మల్కాజ్‌గిరి మండలంలో జూన్‌లో 15.78మీ.లు, జులైలో 14.71మీ.లు,అదనంగా 1.07మీ.లు, మేడ్చల్ మండలంలో జూన్‌లో 9.90మీ.లు, జులైలో 5.60మీ.లు, అదనంగా 4.30మీ.లు, మేడిపల్లిలో జూన్‌లో 15.31మీ.లు, జులైలో 10.56మీ.లు, అదనంగా 4.76మీ.లు, కుత్బుల్లాపూర్ మండలంలో 9.92మీ.లు, జులైలో 5.74మీ.లు, అదనంగా 4.18మీ.లు, శామీర్‌పేట మండలంలో జూన్‌లో 6.43మీ.లు, జులైలో 3.67 మీ.లు, అదనంగా 2.76మీ.లు, ఉప్పల్ మండలంలో జూన్‌లో 14.80మీ.లు, జులైలో 10.47అదనంగా 4.33మీ.లు భూగర్భ జలాలు పెరిగాయి. జిల్లా వ్యాప్తంగ మొత్తం జూన్‌లో 11.28మీ.లు, జులైలో 7.73మీ.లు అదనంగా 3.55మీ.లు పెరిగింది. గత ఏడాది కన్నా ఈ సారి వర్షపాతం అధికంగా ఉండి భూగర్భ జలమట్టం పెరిగింది. అయితే ప్రజలు భూగర్భ జలాలు పెరిగినందున నీటిని విరివిగా వాడకుండా పొదుపుగా వాడాలని భూగర్భజల అధికారులు సూచిస్తున్నారు. మనం వాడిన భూగర్భ జలాలను కూడ తిరిగి భూమిలోకి పంపే విధంగ ఆలోచన చేయాలని సూచించారు. ఇంటి ఆవరణ యందు, పార్కులందు, స్కూల్ బిల్డింగ్స్‌నందు ఇంకుడు గుంతలు నిర్మించి నీటిని అందులోనికి మళ్లించాలని, ఆ నీటిని పొదుపు చేయకుంటే నీటి ఎద్దడిని ఎదుర్కొంటామని అన్నారు. రైతులు తమ పొలాలలో వాన నాటి కుంటలు, నీటి కందకాలు నిర్మించుకుని నీటి ఎద్దడిని అరికట్టవచ్చు. వర్షపాతం, భూగర్భజలమట్టములు జులై 2022లో సాధారణ వర్షపాతం 180.9ఎంఎం, కురిసిన వర్షపాతం 414.5ఎంఎం, అదనంగా 129శాతం నమోదు జరిగింది.

జులై22లో జిల్లా సరాసరి భూగర్భ జల మట్టములు 7.73ఎంబిజిఎల్, జులై2021లో భూగర్భ జలమట్టం 7.42ఎంబిజిఎల్, జూన్2022లో సరాసరి భూగర్భజల మట్టం11.28ఎంబిజిఎల్ నమోదు వివరాలను మేడ్చల్ జిల్లా భూగర్భజల అధికారి కె. రేవతి పేర్కొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు
- త్వరలో వైద్యులు, సిబ్బంది ఖాళీల భర్తీ
- టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్
- తాండూరు ఎంసీహెచ్, జిల్లా ఆసుపత్రిల తనిఖీ
- రికార్డుల నిర్వహణపై అసంతృప్తి

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన టీవీవీసీ కమిషనర్ అజయ్‌కుమార్

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కమిషనర్ అజయ్‌కుమార్

తాండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవంటూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం తాండూరులోని మాతాశిశు సంరక్షణ ఆసుపత్రితో పాటు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని టీవీవీసీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశ:కర్‌తో కలిసి ఎంసీహెచ్ ఆసుపత్రిలోని మహిళ ఓపి, పిల్లల విభాగం, ప్రసూతి విభాగం, ఆపరేషన్ థియేటర్, నవజాత శిశు కేంద్రం తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులు, వారి బందువులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రోగులకు సంబందించి కేర్‌షీట్ రికార్డుల నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వాహణ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించేందకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది భర్తీకీ చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎంసీహెచన ఆసుపత్రిలో కూడ త్వరలో పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బంది ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ప్రైవేట్, కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ అస్పుత్రులు మెరుగుపడుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ అసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అసుపత్రులలో సాధారణ ప్రసవాలపైనే దృష్టి సారించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో దయాలసిస్ రోగులకు అందించే సేవలను మరింత విస్తరించేందకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రక్తనిధి కేంద్రంలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. నిర్మాణ్ సంస్థ ద్వార చేపడుతున్న ఐసీయూ కేంద్రాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ప్రదీప్, ఎంసీహెచ్ నోడల్ అధికారి లలిత కుమారి, డాక్టర్ రమణబాబు, డాక్టర్ ఆనంద్‌గోపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా : మంత్రి మల్లారెడ్డి

సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,ఆగస్టు4,ప్రభాతవార్తః సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన చింత బాబుకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. గురువారం చెక్కును మంత్రి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు. పేద ప్రజలకు సీఎం వరంలాగా సీఎం సహాయనిధి అన్నారు. అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్యసేవలను పొందుతున్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదన్నారు. ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. అనారోగ్యం కారణాలతో ఎవరైనా ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు, మాజీ ఎంపిటిసి చింత శ్రీరాములు, నాయకులు కొమ్ము సుదర్శన్, పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

కరుడుగట్టిన పాత నేరస్తుడి అరెస్టు

-30తులాల బంగారం, 50 తులాల వెండీ
-పెద్ద ఎత్తున్న వాహనాలు స్వాధీనం

శంషాబాద్ ఆగస్టు4,ప్రభాతవార్త : మే నెలలో జైలు నుండి విడుదలై మూడు నెలల వ్యవధిలో 19 నేరాలకు పాల్పడిన కరుడుగట్టిన నేరస్తుడిని అరెస్టు చేసినట్లు శంషాబాద్ డిసిపి ఆర్ జగదీశ్వర్ రెడ్డి ప్రకటించారు. ప్రధాన నేరస్థుడు మునితాని అమర్ రాజ్ కుమార్ రెడ్డి,అలియాస్ మురళి కుమార్ రెడ్డి బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ ఉంటాడు. అంబర్‌పేట్‌లోని మూసారం బాగ్‌కు చెందిన ఇతడు మరో ఇద్దరు స్నేహితులు పాతబస్తీ,యకుత్‌పూరకు చెందిన సల్మాన్ ,చంద్రయణగుట్టకు చెందిన అబ్దుల్ అలియాస్ శేరతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇతనిపై 58కేసులు ఉండడంతో మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పిడి యాక్ట్ ప్రయోగించారు. మే నెలలో జైలు నుండి విడుదలైన ఇతడు మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డాడు. రాజ్ కుమార్ రెడ్డి పోలీసులకు చిక్కగా మరో ఇద్దరు పరారిలో ఉన్నారు. నిందితుడు తన వద్ద కత్తిని పెట్టుకుని ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఉంటాడు. పోలీసులు వెంటాడుతున్నట్టు అనుమానం వస్తే జనసంచారం లేని అటవీ ప్రాంతాల్లో వెళ్లి తల దాచుకుంటాడని తెలిపారు. నిందితుడి వద్ద 30తులాల బంగారు ఆభరణాలు,1/2 కెజీ వెండి ఆభరణాలు,6ద్విచక్ర వాహనాలు 7 ల్యాప్ టాప్‌లు ఒక నికాన్ కెమెరా ఆపిల్ ఫోన్,సోని హ్యాడికామ్ స్వాధీనం చేసుకున్నారు. ఇత్తడిపై సైబరాబాద్ రాచకొండ హైదరాబాద్ కమిషనర్‌రేట్ పరిధిలో అనేక కేసులు ఉన్నట్లు వెల్లడించారు. ఇతడు ఎప్పుడు ఒంటరిగా తిరుగుతూ దోపిడీలకు పాల్పడుతుంటాడని తెలిపారు. నిందితున్ని పట్టుకొని రికవరీ చేసిన రాజేంద్రనగర్ ఏసిపి గంగాధర్,ఇన్స్‌పెక్టర్ నాగేంద్ర బాబు,పవన్ కుమార్,ఎం.రమేష్‌లను డిసిపి జగదీశ్వర్ రెడ్డి అభినందించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలు పరికరాలను పరిశీలిస్తున్న డిసిపి జగదీశ్వర్ రెడ్డి

జాతీయత ఉట్టిపడేలా వజ్రోత్సవాలు నిర్వహించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

వికారాబాద్, ఆగష్టు 04, ప్రభాతవార్త ః జాతీయత ఉట్టిపడేలా జిల్లా వ్యాప్తంగా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్సు హాలులో వజ్రోత్సవాల నిర్వహణ పై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం నెలకొనేలా ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవేడుకలు నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిపై జెండాల ఆవిష్కరణ అయ్యేలా అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. 16వ తేదీన ఏక కాలంలో ఎక్కడివారు అక్కడ సామూహిక జాతీయ గీతం ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 17వ తేదీన రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేసేందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. 18న క్రీడల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా యువజన క్రీడల అదికారిని ఆదేశించారు. 19న దవాఖానాలు, అనాథాశ్రమాలు. జైళ్ల లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేయాలని డీఈఓ ను ఆదేశిం చారు. 20న దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా ముగ్గుల పోటీ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నా రు. 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరు గుతుందని కలెక్టర్ తెలిపారు. 22న వజ్రోత్సవాల ముగిం పు కార్యక్రమానికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపా రు. ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్ఓ విజయకుమారి, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఈఓ రేణుకాదేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరులను కాపాడుదాం

యాచారం, ఆగస్టు 4 ప్రభాతవార్త వెంచర్లలో ఏర్పాట్లలో నాలా కబ్జాలను అరికట్టి ప్రకృతి వనరులను కాపాడాల్సిన భాధ్యత అందరిపై ఉందని తహసీల్దార్ సుచరిత అన్నారు. నాలాపై అక్రమ కట్టడాలు తొలగించాలని తహసీల్దార్ దృష్టికి సమస్యను తీసుకురావడంతో గురువారం తహసీల్దార్ మండలంలోని నంది వనపర్తి గ్రామంలో ఆర్ఐ వెన్నెల, ఇరిగేషన్ సూపర్‌వైజర్: రమేష్ తో కలిసి పర్యటించి కబ్జా తదితర విషయాలను పరిశీలించారు. సహజ వనరులైన నీటి ప్రవాహాన్ని అడ్డుకునే ఇలాంటి అక్రమ గోడలను తొలగించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడైనా నాలా కబ్జాలకు గురి అయితే వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాలా ఎక్కడ వరకు కబ్జాకు గురి అయిందో గుర్తించి పూర్తిగా గోడను తొలగించాలని ఇరిగేషన్ సూపర్‌వైజర్ సూచించారు. ఎక్కడైనా అక్రమ కట్టడాలు ఉంటే వాటిని తొలగించడం తప్పదన్నారు. అక్రమార్కులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాలా కబ్జాను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుచరిత, ఆర్ఐ, ఇరిగేషన్ సూపర్‌వైజర్లు

ఉపాధిహామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి

పెద్దేముల్,ఆగస్టు 4, ప్రభాతవార్త: ఉపాధిహామి కూలీలకు కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని జడ్‌పిటిసి ధారాసింగ్ డిమాండ్ చేశారు. గత రెండు నెలల క్రితం ఉపాధిహామీలో పనులు చేసిన కూలీలకు కూలీ డబ్బులు ఇంతవరకు చెల్లించకపోవడంతో కాంగ్రెస్ నాయకులు కూలీలలో కలిసి గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడించి చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభరాణి, జడ్‌పిటిసి ధారాసింగ్, మండలపార్టీ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ ఉపాధి పనులు చేసిన కూలీలకు రెండు నెలలు గడిచిన ఇంతవరకు కూలీడబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని గొప్పలు చెబుకుంటున్న నాయకులు కూలీలకు కూలీ డబ్బులే చెల్లించలేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హమీల అమలులో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విపలమైందని ఆరోపించారు. అధికారులు కూడా నిర్లక్షంగా వ్యవహరిస్తు ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. యంపిడిఓ హమి ఇచ్చె వరకు ధర్నా విరమించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ధర్నా స్థలికి చేరుకున్న యంపిడిఓ లక్ష్మయ్య మాట్లాడుతూ సాంకెతిక సమస్య వల్ల చెల్లించలేకపోయామని వారంలోగా కూలీ డబ్బులు చెల్లించే విధంగా చూస్తామని హమి ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, నాయకులు న్యాయవాది ఎల్లారెడ్డి, డివై నర్సిములు, సిహెచ్ రాములు. కోళ్ళ పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రదాయిని

-కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

కొర్రెముల గ్రామానికి చెందిన మంగమ్మ కుటుంబ సభ్యులకు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన 30 వేల చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

ఘటకేసర్ రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త: సీఎం రిలిఫ్ ఫండ్ పేదలకు వరప్రదాయినియని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘటకేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన ఎం. మంగమ్మకు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన 30 వేల రూపాయల చెక్కును గురువారం మంత్రి లబ్దిదారురాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎం రిలిఫ్ ఫండ్ పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంటు బైనగారి నాగరాజు, గ్రామ శాఖ టీఆర్ఎస్ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, ప్రధాన కార్యదర్శి పోలగోని రాములు గౌడ్, బబ్లూ పాల్గొన్నారు.

గోదుమకుంటలో ఇంటింటికి మొక్కల పంపిణీ

గోదుమకుంటలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

కీసర, ఆగస్టు4, ప్రభాతవార్త: హరితహరంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గోదుమకుంట గ్రామంలోని వివిధ కాలనీలలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి పసిపిల్లల్లా పెంచి వృక్షాలను తయారు చేయాలని సూచించారు. హరితహరం ద్వారా గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కనిపిస్తుందన్నారు. గ్రామంలోని వివిధ కాలనీలలో హరితహరం కింద ప్రజలు మొక్కలు నాటి వాటికి నీటిని పోయాలని కోరారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం యాదవ్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిటి వైద్య కళాశాలలో ఎముకల, కీళ్ల దినోత్సవం

మేడ్చల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్‌లో గల మెడిసిటి మెడికల్ కళాశాలలో ఎముకల, కీళ్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఈచ్ వన్ సేవ్ వన్‌అనే నినాదంతో కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో వర్క్‌షాప్, పేపర్ ప్రజంటేషన్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రమాదాల బారినపడ్డ వారికి తక్షణమే చేయాల్సిన ప్రథమ చికిత్సపై ఆస్పత్రిలోని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వీకేవీ ప్రసాద్, ఎం ఎస్ గౌడ్, కళ్యాణ్, కౌషిక్, రుషికేష్, ప్రిన్సిపాల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ శైలేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ

విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న కౌన్సిలర్ నాగరాజు, ట్రస్టు సభ్యులు,

మేడ్చల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : మేడ్చల్ మున్సిపాలిటిలోని 8వ వార్డు పరిధి హనుమాన్‌నగర్‌లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీపాద వల్లభ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడి కేంద్రంలోనిచిన్నారులకు పలుకలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ నాగరాజు, ట్రస్టు ఫౌండర్ చైర్మన్ రమేస్ గుప్త, ప్రధాన కార్యదర్శి దశరథ్ ముదిరాజ్, సభ్యులు జహంగీర్, రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, అంగన్‌వాడి టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కడ్తాల్, ఆగస్టు 04, ప్రభాతవార్త, కడ్తాల్ మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో బుధవారం సయత్రం పచ్చిపాల సురేష్ 32, రోజు మాదిరిగానే సాయత్రం తన వ్యవసాయ పోలానికి వెళ్లగా బోరు మోటర్ పనిచేయలేదు దీంతో విద్యుత్ తీగలు సరిచేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ్మ గురువారం పరామర్శించి సురేష్ భౌతికకాయానికి నివాళి అర్పించి బాదిత కుటుంబ సభ్యులకు. రూ. 10వేలు, ఆర్థిక సహాయం అందజేసారు, ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, యాదయ్య, కృష్ణయ్య, మల్లేష్, నారయణ, చంద్రయ్య, చేన్నయ్య, నర్సింహ్మ, సాయిలు, సురే ష్, బాలకృష్ణ, శేఖర్, అంజయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా బోనాలు..కట్ట మైసమ్మకు పూజలు

ఘటకేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త: ఎదులాబాద్‌లో గురువారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. లక్ష్మినారాయణచెరువు మినిట్యాంక్‌బ ండ్ వద్ద వెలిసిన కట్ట మైసమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించారు. చెరువు పూర్తిగా నిండి అలుగు మత్తడి వస్తుండటంతో చెరువు కట్టపైకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. గంగపుత్ర సంఘం సభ్యులు చెరువు అలుగు వద్ద నీటిలో బల్లపీఠేలు ఏర్పాటు చేసి నడవడానికి అలుకూలంగా చేశారు. చెరువు నీటిలో చెక్కపీఠెలపై మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లడం వినూత్నంగా కనిపించింది. డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య కట్టమైసమ్మ ఆలయం వరకు బోనాలతో వెళ్లారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎదులాబాద్‌లో చెరువు అలుగు వద్ద నీటిలో చెక్కపీఠలపై బోనాలను తీసుకువెళ్తున్న మహిళలు

ప్రభుత్వం విఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలి

అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న విఆర్ఏలు

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త: విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఎంతకైన తెగిస్తామని మండల విఆర్ఏల సంఘ అధ్యక్షుడు రమేష్ హెచ్చరించారు. పెద్దేముల్ మండల కేంద్రంలో విఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె గురువారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరీని విడనాడి విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం ఉపాధ్యాక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, ఉప కార్యదర్శి బాలయ్య, సహ కార్యదర్శి సమీర్, జిల్లా కో కన్వీనర్ జనార్ధన్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న విఆర్ఏలు.

కోడంగల్ మండలంలో

కోడంగల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : ప్రభుత్వం మొండి వైఖరి వీడి విఆర్ఏల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోడంగల్ విఆర్ఏ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. గత 11రోజులుగా విఆర్ఏలు తమ న్యాయ బద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అర్హత గల విఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, పే స్కేల్ అమలు చేయాలని, 55ఏళ్లు పైబడిన విఆర్ఏల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఏలకు మద్దతు తెలుపుతున్న బిజెపి నాయకులు

దోమ మండలంలో

దోమ.ఆగష్టు 4 ప్రభాతవార్త : ప్రభుత్వం విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బిజెపి పర్గి నియోజకవర్గ ఇంచార్జి మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, దోమ మండల బిజెపి అధ్యక్షులు శేరి రాంరెడ్డి అన్నారు. దోమ మండల కేంద్రంలో విఆర్ఏలు నిరవదిక సమ్మె చేస్తున్నందున గురువారంనాడు వారు ముఖ్య అతిథిగా హజరై సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భముగ వారు మాట్లాడుతూ... 55 సంవత్సరాలు నిండిన ఉద్యోగులవారి పిల్లలకు ప్రమోషన్లు కల్పించి, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోత్కూర్ సర్పంచ్‌కేశవులు, జిల్లా ఓబిసి అధ్యక్షులు మేకల యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విఆర్ఏలు పని చేస్తున్నారని అన్నారు. వారికి వెంటనే పేస్కెల్ అమలు చెయ్యాలనిపేర్కొన్నారు. విఆర్ఏల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల విఆర్ఏలు శ్రీను, బాలు, నర్సిములు, తదితరులు పాల్గోన్నారు.

పల్లె పల్లెకు నల్సార్

-రైతులకు సత్వర న్యాయ సహాయం

-లీఫ్స్ సంస్థతో ఒప్పందం

శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న నల్సార్ రిజిస్ట్రార్ ప్రొ.బాలకిష్టారెడ్డి, పాల్గొన్న లీఫ్స్ సంస్థ నిర్వాహకులు సునీల్‌కుమార్, తదితరులు

శామీర్‌పేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

రైతులకు చట్టాన్ని చుట్టం చేసేందుకు నల్సార్ లా యూనివర్సిటీ శ్రీకారం చుట్టింది. గురువారం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో రైతులకు న్యాయసేవలను అందించటం కోసం నల్సార్, లీఫ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. దుక్కి దున్నే దగ్గర నుంచి పండిన పంటను అమ్ముకునే దాకా రైతులకు అనునిత్యం చట్టాలతో అవసరం పడుతుంది. రాష్ట్రంలో సాగు చట్టాలు రెండు వందలకు పైగానే ఉన్నాయి. ఈ చట్టాలపై రైతులకు అవగాహన, అవసరమైన ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం అందిందే అవసరం రోజురోజుకు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులకు న్యాయసేవలను అందించటం కోసం నల్సార్, లీఫ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని నల్సార్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, లీఫ్స్ సంస్థ నిర్వాహకులు, ప్రతినిధిది సునీల్‌కుమార్‌లు పేర్కొన్నారు. దేశంలోనే అత్యున్నత న్యాయ విశ్వవిద్యాలయంగా గుర్తించబడిన నల్సార్ సుక్షితులైన న్యాయ నిపుణులను తయారు చేయటమే కాదు మారుమూల పల్లెల్లో కూడ యువతీ, యువకులకు పారాలీగల్ శిక్షణ ఇచ్చింది. వీరి ద్వారా పది లక్షల మంది పేదల భూమి సమస్యలు పరిష్కారం అయినాయి. ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సారధ్యంలో నడుస్తున్న నల్సార్ భూమి హక్కుల కేంద్రం తొమ్మిది గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో భూ వివాదాలను పరిష్కరించింది. వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో భూమి హక్కుల క్లినిక్ ఏర్పాటు జరిగింది. వేల మందికి శిక్షణా తరగతులను నిర్వహించింది. భూ చట్టాల సమీక్షలో కీలక పాత్రను పోషించింది. రైతులకు సాగు న్యాయం అందించే ప్రయత్నాన్ని ప్రారంభిస్తుంది. పద్దెనిమిది ఏళ్ల క్రితం నల్సార్ నుంచి లా పట్టా పొందిన నాటి నుంచి రైతుల కోసం విశేష కృషి చేస్తూ భూమి సునీల్‌గా పేరు తెచ్చుకున్న నల్సార్ విద్యార్థి సునీల్‌కుమార్. ఇప్పటి వరకు నల్సార్ భూమి హక్కుల కేంద్రం నిర్వహించిన కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించారు. తాను సారధ్యం వహిస్తున్న లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) సంస్థ రైతులకు చట్టాన్ని చుట్టం చేయటం కోసం విశేష కృషి చేస్తుంది. భూమి హక్కుల పరీక్షా కేంద్రం, సాగు న్యాయం, భూన్యాయ శిబిరాలు, సాగు చట్టాలు, మీ భూమి మీ హక్కు, న్యాయగంట, సాగు న్యాయ నేస్తం లాంటి పలు కార్యక్రమాలతో రైతులకు అండగా నిలుస్తుంది. నలానర్, లీఫ్స్ సంస్థలు కలిసి రానున్న రోజులలో రైతుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. గ్రామీణ యువతకు వ్యవసాయ చట్టాలపై శిక్షణ, సాగు చట్టాలపై అవగాహణ కార్యక్రమాలు పల్లెల్లో సాగు న్యాయ శిబిరాలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించబోతున్నాయి. గ్రామీణ యువతకు వ్యవసాయ చట్టాలపై శిక్షణ, సాగు చట్టాలపై అవగాహణ కార్యక్రమాలు, పల్లెల్లో సాగు న్యాయశిబిరాలు లాంటిపలు కార్యక్రమాల నిర్వాహణ కోసం నల్సార్‌లో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు నల్సార్ లా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డిసిగ్నిటే అండ్ రిజిస్ట్రార్ ప్రొ.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ నిఖిల

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల

వికారాబాద్, ఆగష్టు 4, ప్రభాతవార్త : ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లపై ఇష్టాను సారంగా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాలులో ఆర్టీసీ, రవాణాశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బస్టాండ్‌లలో ఆటోలు పార్క్ చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఆటోలకు సంబంధించి ప్రత్యేకమైన పార్కింగ్ స్థలానికి కెటాయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వికారాబాద్, తాండూరు, కోడంగల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రైవేటు వాహనాలు నిలపకుండా కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డీపీఎం జ్యోతి, వికారాబాద్, తాండూరు, పరిగి డిపో మేనేజర్లు మహేశ్‌కుమార్, అండాలు, పవిత్ర పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, ఆగష్టు 4, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా గురువారం ఎస్పీ అధికారిక ప్రకటన విడుదల చేశారు. కుంభవృష్టిలా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు నీటి ప్రవాహాల వైపు వెళ్ళవద్దని సూచించారు. అత్యవసర సమయంలో ప్రజలు వరద ఉధృతిని దాటుటకు వీలుకాని పక్షంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మోమిన్‌పేట మండలంలో వ్యవసాయ పనులు ముగించుకుని అయ్యమ్మ చెరువు అలుగు దాటే క్రమంలో టెకులపల్లి గ్రామానికి చెందిన కొండగల్లు అంజయ్య నీటి ప్రవాహంలో కొట్టుకుని పోయిన విషయాన్ని ఎస్పీ మరో సారి గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వాగుల వద్ద అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ పనులు చేసుకునే రైతులు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. వాహనదారులు వరద ఉధృతి ఉన్న ఉన్న వాగులు దాటే ప్రయత్నం చేయరాదని, రోడ్లపై గుంతలలో నీరు నిల్వ ఉండటంతో తగు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ప్రజలకు ఏవైన సమస్య తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు.

నాడెంచెరువు అలుగును ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

-అధికారులకు ఫిర్యాదు చేసిన మత్స్యకారులు

ఘటకేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త: ఘటకేసర్ మండలం వెంకటాపూర్‌లోని నాడెంచెరువు అలుగును హిటాచ్చీతో ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రాథమిక మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్లు 814, 815, 816లలోని 56 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నాడెంచెరువును ఆక్రమించుకోవడానికి పూస కుటుంబసభ్యులు ప్రయత్నిస్తున్నారని చెరువు నుంచి నీటిని బయటకు పంపించేందుకు అలుగును దెబ్బతీశారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఘటకేసర్ తహశీల్దార్, ఇరిగేషన్ ఏఈ, పోలీస్ ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు పత్రాలు అందజేశారు. చెరువు భూమిని పట్టాభూమిగా రికార్డులు మార్చుకొని రాంనగర్‌కు చెందిన పూస భగవాన్‌దాస్. పూస నందకుమార్, పూస ఈశ్వర్, పూస ప్రవీణ్, పూస విక్రమ్ సోదరులు 200 మందితో చెరువు వద్దకు వచ్చి మత్స్యకారులను, అధికారులను బెదిరించి కోర్టు ఆదేశాలు ఉన్నాయని పోలీసులను తప్పుదోవ పట్టించి బందోబస్తు మధ్య పొక్లెయిన్‌తో చెరువు అలుగు వద్ద పైపులను ధ్వంసం చేశారని తెలిపారు. చెరువు నుంచి నీటిని బయటకు పంపితే చెరువుపై ఆధార పడిన 210 మత్స్యకారుల కుటుంబాలు జీవనోపాధి కోల్పోతారని రైతులకు పంటలకు ఇబ్బంది కల్గుతుందని పేర్కొన్నారు. ఏలాంటి అనుమతి లేకుండా అలుగు కూల్చివేతకు పాల్పడిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఎంపిటిసి నీరుడి రామారావు, నాయకులు నీరుడి శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు నీరుడీ లింగం, మాజీ అధ్యక్షులు నీరుడి శంకర్, ఉపాధ్యక్షులు నీరుడి క్రిష్ణ, ప్రధానకార్యదర్శి బీడి పాండు, కోశాధికారి నీరుడి నర్సింహ్మాలతో పాటు సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఇరిగేషన్ ఏఈకి ఫిర్యాదు చేస్తున్న మత్స్యకారుల సంఘం సభ్యులు

విఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని నిరసన

ఘటకేసర్, ఆగష్టు 4, ప్రభాతవార్త: విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మండల విఆర్ఏల జేఏసీ అధ్యక్షులు కృష్ణ కోరారు. ఘటకేసర్ తహసీల్ కార్యాలయం ముందు విఆర్ఏలు గత నెల 25 నుంచి రిలేనిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. 11 రోజులకు దీక్షలు చేరుకోగా గురువారం అక్కడి నుంచి ఘటకేసర్‌లోని ఎదులాబాద్ రోడ్డు మీదుగా చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్ర ం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి విస్మరించిందని తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంబేద్కర్ అందజేసిన పత్రంలో పేర్కొన్నారు. ఈసందర్భంగా విఆర్ల సమస్యలను తీర్చాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. విఆర్ఏల జేఏసీ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని విఆర్ఏలు ఈనిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చేవరకు రిలేనిరాహారదీక్షలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

అనాథ వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ

జగదేవ్‌పూర్, ఆగస్టు 4 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన గడ్డమీది కమలమ్మ, కొత్తగాండ్ల వజ్రమ్మలకు ఎవరూ లేక పోవడంతో గ్రామానికి చెందిన పలువురు నాయకులు వారికి అండగా మేమున్నామంటూ గురువారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ తోడులేని వృద్ధులకు సహాయంగా నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. కార్యక్రమంలో తెరాస మండల బిసిసెల్ అధ్యక్షుడు మామిండ్ల శ్రీశైలం, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి, గ్రామ యువకులు మన్నె సత్యం, చంద్రమౌళి, అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి ఊరేగింపు

తొగుట, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని వెంకట్రావుపేటలో కొలువు తీరని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, జీడికంటి సత్యనారాయణ చార్యుల అధ్వర్యంలో లోక కళ్యాణార్థం స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని గరుడ వాహనం మీద గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపిటిసి కంకణాల నర్సింలు, మాజీ సర్పంచ్ జీడీపల్లి అ ంజమ్మప్రతాప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కాస్య అంజనేయులు, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, రాజు, నర్సింలు, అంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల అనుభవంలో కొత్త ప్రమాణాలు

నాగారం ఆగస్టు4, ప్రభాతవార్త : ప్రముఖ విమానయాన సంస్థ అయిన ఇండిగో, ఒక కొత్త విప్లవాత్మక త్రీ పాయింట్ డిసెంబార్కేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టింది. ఈ ప్రక్రియ తన కస్టమర్‌లను మునుపెన్నడూ లేనంత వేగంగా విమానం నుండి నిష్క్రమించడానికి వీలు కల్పిస్తుంది. కొత్త త్రీ పాయింట్ డిసెంబార్కేషన్ ప్రక్రియ రెండు ముందరి ఒక వెనక ఎగ్జిట్ రాంప్ ద్వారా నిర్వహించబడుతుంది. ప్రపంచలోని మొదటిసారిగా ఈ ప్రక్రియను ఉపయోగించిన ఎయిర్‌లైన్‌గా ఇండిగో నిలిచింది. ఈ ఉన్నతమైన త్రీ పాయింట్ డిసెంబార్కేషన్ ప్రక్రియ ఇండిగో తన 16వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారుల అనుభవంలో కొత్త ప్రమాణాలను నిర్ధేశించడంలో సహాయపడుతుంతన్నట్లు వెల్లడించింది.

ముగిసిన దళిత్ జర్నలిస్టుల శిక్షణ తరగతులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/సిద్దిపేట అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త : వృత్తి ధర్మం.. సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి దళిత జర్నలిస్టుపై ఉందని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఎహాల్‌లో గురువారం దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత్ జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్ య్రక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు, సబ్సిడీలపై దళితులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు డైరెక్టర్, సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య, జర్నలిస్టు గొర్ల బుచ్చన్న, దళిత్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం, ప్రధాన కార్యదరి ్శ మంద జనార్ధన్, గౌరవాధ్యక్షుడు బి.రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, టిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, సాకి ఆనంద్, పాల సాయిరాం, కౌన్సిలర్ ఎడ్ల రవీందర్‌రెడ్డి, సొసైటీ నాయకులు దేవి కిరణ్, చంద్రం, రవి, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యవంతమైన సేవలను అందించడమే లక్ష్యం

శామీర్‌పేట ఆగస్టు4, ప్రభాతవార్త : దుకాణాలలో నమ్మకమైన ,సౌకర్యవంతమైన పేమెంట్ ట్రాకింగ్ కోసం స్మార్ట్ స్పీకర్‌ను ఆవిష్కరించామని అగ్రగామి ఫిన్ టెక్ సంస్థ ఫోన్ పే ప్రకటించింది. ఈ స్మార్ట్ స్పీకర్ 8నగరాల్లో ఆవిష్కరించబడగా ఇప్పటికే లక్షకు పైగా సాధనాలకు ఫోన్ పే మర్చంట్ భాగస్వాములు ఉపయోగిస్తున్నారు ఈ స్మార్ట్ స్పీకర్ పలు భాషల్లో పేమెంట్ నోటిఫికేషన్లను అందిస్తుందని తయారీ లోపాలు ఏమైనా ఉంటే జీవిత కాలం పాటు ఉచిత మార్పిడీ అవకాశం కూడా ఉన్నట్లు వెల్లడించింది.

నేడు లింగాల పద్మారావు సంస్మరణ సభ

హవేళిఘనపూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు, మాజీ ఎంపీపీ లింగాల పద్మారావు గత నెల 24న ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్స్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే లిం గాల పద్మారావు సంస్మరణ సభను విజయవంతం చేయాలని హవేళి ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ కోరారు. ఈ సంద ర్భం వారు మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ పార్ట

ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మీనివాస్, తదితరులు

తలకొండపల్లి ఆగస్టు4,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గురువారం టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మి నివాస్ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వలన చాలా మంది విద్యార్థులు త్రీవ ఇబ్బందులకు గురువుతున్నారని మండలంలోని చుట్టు పక్కల ఉండే గ్రామాల పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నారని మరికొందరు మధ్య లోనే చదువును ఆపి వేస్తున్నారని కావున తలకొండపల్లిలో చదువుకునే విద్యార్థుల కోసం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్,బెస్తా యాదగిరి,కుమార్,రవీంద్రనాథ్,శివ,పాల్గొన్నారు.

స్వామి గౌడ్‌ను అభినందించిన ఎస్సై

తలకొండపల్లి ఆగస్టు4,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలోని దేవుని పడకలు గ్రామానికి చెందిన రావిచెట్టు స్వామి గౌడ్ అనే వ్యక్తి 14వేలు రూపాయలను పొగోట్టుకున్నారు.ఇతనికి చెందిన ప్రాథమిక పాఠశాలలో విద్యాభాసం చేస్తున్న విద్యార్థులు శ్రావణి ,అక్షయ్‌లకు డబ్బులు దొరకడంతో హెచ్ఎం సురేష్ కుమార్‌రెడ్డికి అందజేశారు.దీంతో హెచ్ఎం ఎస్సై శివ శంకర్ ప్రసాద్‌కు సమాచారం అందించి డబ్బులను ఇచ్చారు.ఇట్టి డబ్బులను పోగొట్టుకున్న స్వామిగౌడ్ పాఠశాల వసతుల కోసం తిరిగి డబ్బులను అందజేశారు. పాఠశాలకు డబ్బులు అందజేయడంతో స్థానిక ఎస్సై శివశంకర్ వర ప్రసాద్ ,హెచ్ ఎంతో పాటు గ్రామస్తులు స్వామి గౌడ్‌ను అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు..దొంగలు బెడదకు చెక్

-విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసిన సర్పంచ్

నందిగామలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,తదితరులు

నందిగామ ఆగస్టు4,ప్రభాతవార్త :
నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం నందిగామ మండల కేంద్రంలో బెతానియా చర్చి నుండి బైపాల్ 44వ జాతీయ రహదారి వరకు ఎల్ఈడి విధీ లైట్లను ఏర్పాటు చేశారు.చీకటి పడితే ఈ రహదారిపై వెళ్లాలంటెనే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించేదన్నారు.పరిశ్రమలో విధులు నిర్వహించుకొని,వ్యవసాయ పనులు ముగించుకొని వచ్చే మహిళ కూలీల నుండి కార్మికుల నుండి చైన్ స్నాచింగ్,నిలువు దోపిడీ చేసే వారన్నారు.ఎల్ ఈడి వీధిలైట్ల ఏర్పాటు వల్ల ఈ రహదారిపై వేళ్లే ప్రతి ఒక్కరికి సౌకర్యంగా,భద్రత ఉంటుందన్నారు.గ్రామాభివృద్ధికి ఎళవేళాలా సహాయ సహకారాలందిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు ఈశ్వర్, నాయకులు నేరేళ్ల బాల్ రెడ్డి,ఎర్రగారి రమేష్,చెన్నగళ్ల సంజీవ,షంషోద్ధిన్ గ్రామస్తులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల ప్రోత్సాహం అభినందనీయం

-చేవెళ్ల మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్

చేవెళ్లలోని కేజీబీవి పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేస్తున్న సామాజిక కార్యకర్త రామక్రిష్ణారావు

చేవెళ్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త
పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలనను దాతలు అందించడం అభినందనీయమని చేవెళ్ళ మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అన్నారు. గురువారం చేవెళ్ళ మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాలలోని విద్యార్థులకు చేవెళ్ళ ప్రభుత్వ పాఠశాల 2003 పదవ తరగతి బ్యాచ్‌కి చేందిన విద్యార్థులు సుమారు 30 వేలు విలవ చేసే 1200 నోట్ పుస్తకాలను సామాజిక కార్యకర్త రామక్రిష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు దాతలు ఏదో రకంగా సహయకారం అందించడం జరుగుతుందన్నారు. దాతలు చేసిన సహాయంను విద్యార్థులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.యువత సామాజిక సేవా కార్యక్రమంల్లో ముందుంటారన్నారు. ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసిన వారవుతారన్నారు. అన్ని దానాల్లో కేల్లా విద్యాదనం గోప్పదని గ్రహించిన యువత పుస్తకాలను దానం చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమమన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి పాఠశాల ప్రత్యేకాధికారి శ్వేతారెడ్డి, దాతలు శ్రీకాంత్‌రెడ్డి, అనంతరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, అజయ్,రమేష్, ఎండి లయిక్, మౌంజన్, బుచ్చయ్య, బుచ్చిరెడ్డి, రవి, మల్లేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తలకొండపల్లి ఆగస్టు4,ప్రభాతవార్త :
గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్పంచ్ సంగిత శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు మంజూరైన 17 లక్షల రూపాయలతో పలు పనులను ప్రారంభించారు.జిల్లా పరిషత్ నుండి జడ్పి కో ఆప్షన్ నిధుల నుండి 6లక్షల 50వేలు,మండల పరిషత్ నుండి 1లక్ష 50 వేలతో అండర్ గ్రౌండ్ పనులు ప్రారంభించామని అదే విధంగా ఎస్సీ కాలనీలో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ నిర్మిస్తున్న వినాయక మండపం నిర్మాణ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఎంపిడిఓ రాఘువులు,ఉప సర్పంచ్ అజిజ్,ఎంపిటిసి అంబాజీ,పాక్స్ వైస్ చైర్మన్ కూన రవి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి,కార్యదర్శి శరత్,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరామ్,కో ఆప్షన్ మెంబర్ వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ యాదవ్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ,నరేందర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ఎంసి చైర్మన్ చెన్నకేశవులు,నాయకులు వెంకట్ రెడ్డి,దస్తగిరి, అంజిరెడ్డి, వద్దే రాజు,అభిలాష్‌గౌడ్,సుధాకర్ ,శేఖర్ యాదవ్,బాలరాజ్ యాదవ్, ఖాజా, నాయీమ్,కారొబార్ రవి,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్, తదితరులు

11వ రోజుకు చేరుకున్న వీఆర్ఏల సమ్మె

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

నందిగామలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

శంషాబాద్‌లో విఆర్ఎల సమ్మె నిర్వహిస్తున్న దృశ్యం

స్పురహ కోల్పోయిన వీఆర్ఏ తోల్కట్ట

షాద్‌నగర్ మండలంలో

షాద్‌నగర్, ఆగస్టు 4, (ప్రభాతవార్త) : తమ హక్కుల పోరాటం కోసం వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలు గురువారం 11వ రోజుకు చేరుకున్నాయి. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వీఆర్ఏలు షాద్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు 11 రోజుల నుంచి నిరవధిక సమ్మెలు చేపట్టి తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారు. అందులో భాగంగా వీఆర్ఏల ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు దత్తాత్రేయ ఆధ్వర్యంలో వీఆర్ఏలు అంతా కలిసి షాద్‌నగర్ ముఖ్యకూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్ఏలు మాట్లాడుతూ... వీఆర్ఏలను ప్రభుత్వం పూర్తిగా విస్మరిచ్చిందని,, తమ సమస్యలు తీరే వరకు పోరాటాలు ఆపే ప్రసక్తి లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ రంగారెడ్డి జిల్లా కో చైర్మన్ జానకిరామ్, సెక్రెటరీ నరసింహా, ఫరూక్‌నగర్ మండల వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో

నందిగామ ఆగస్టు4,ప్రభాతవార్త : ఒడ్డు దాటె వరకు ఓడమల్లన్న ...ఒడ్డు దాటాక బోడి మల్లన్న అనే చందంగా సిఎం కెసిఆర్ పాలన విధానం అత్యంత దుర్మార్గంగా తయారైందని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు.విఆర్ఎల న్యాయమనైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరష్కరించాలని నందిగామ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వీర్లపల్లి శంకర్ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేవల్లె కుమార్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉమ్మెంతాల అంతయ్య, మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి,కాంగ్రెస్ డైరెక్టర్లు అంజి,వెంకట్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, నాయకులు టైలర్ కృష్ణ,పిట్టెల రాములు, సి.నర్సింలు, శివగళ్ల సుమన్,చెన్నగళ్ల యాదగిరి సీతారాం,మంకాల శ్రీశైలం,పద్మారం వెంకటేష్,బుడ్డ నర్సింహ్మ,చేగూరు రాజశేఖర్,బుగ్గ శ్రావణ్,తుపాకుల శేఖర్,విఆర్ఎలు కావలి కృష్ణయ్య,కావలి రమేష్,వెంకటయ్య,జంగ అంజయ్య, కావలి మల్లయ్య,కావలి సాయన్న,కావలి కమలమ్మ, అనురాధ,యాదయ్య,పెద్ద నర్సింలు,జంగయ్య, ఉన్నారు.

శంషాబాద్ మండలంలో

శంషాబాద్ ఆగస్టు4,ప్రభాతవార్త : విఆర్ఎల నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది.ఈ సమ్మెకు మద్దతుగా డిప్యూటీ తహసీల్దార్ నరేష్ సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,జూనియర్ అసిస్టెంట్ అజయ్ టైపిస్ట్ నరేష్,శ్రీకాంత్ మద్దతు పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఆర్ఏ మండల అధ్యక్షుడు పానుగంటి నర్సింహా రవి, సలీం,శివ మహేందర్,ఓం ప్రసాద్, రాజేష్, హేమలత, సంతోషలు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలంలో

మొయినాబాద్ అగస్టు 4, ప్రభాతవార్త : వీఆర్ఏల పేస్కేల్ పెంచాలని డామాండ్ చేస్తూ గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని భీజాపూర్ రహదారి పై నిరసన ర్యాలీ నిర్వహించారు, అసెంబ్లి సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ 2020 సెప్టెంబర్ 9న నూతన చట్టం తెస్తున్న సందర్భంగా వీఆర్ఏలకు పేస్కేల్ పెంచుతామని, వారి వారసులకు ఉద్యోగ హర్హత కలిపిస్తామని ఇచ్చిన హమిని నిరవేర్చాలని డిమాండ్ చేశారు, వీర్ఏల ర్యాలీలో మండలంలోని తోల్కట్ట గ్రామానికి చెందిన అం జయ్య సొమ్మసిల్లి పడిపోయి కోట్టుకుంటుండగా రోడ్డు చుట్టు ప్రక్కల షాపులవారు వచ్చి అతన్ని నీళ్లుతాపి లేపారు.

పంటను ట్రాక్టర్‌తో దున్ని కబ్జాకు పాల్పడుతున్నారు

-సర్పంచ్ భర్త వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసిపై చర్య తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించిన బాధితులు

శంషాబాద్ ఆగస్టు4,ప్రభాతవార్త :
బహదూర్ గూడ సర్పంచ్ భర్త వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి జంగయ్య తమ భూమిని అక్రమంగా దున్ని అందులో ఉన్న బోర్‌వెల్‌ను పెకిలించి వేశారని గ్రామానికి చెందిన జహంగీర్ మిస్కిన్ బి.గౌస్ ఖాన్,శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బహదూర్ గూడ గ్రామంలో తమకు పూర్వీకుల నుండి సంక్రమించిన రెండు ఎకరాల 30 గుంటల భూమిలో తాము వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నామని అదే తమకు జీవన ఆధారమని వారు తెలిపారు.కాగా గ్రామ సర్పంచ్ కమ్మదనం సుజాత భర్త వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి జిట్టె జంగయ్య ఆ భూమిపై కన్నేసి తమకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు.ఆ భూమిలో ఆకుకూరాలు పండించుకుంటూ తాము జీవనోపాధి పొందుతున్నామని ఐదు రోజుల క్రితం వీరు దౌర్జన్యంగా తమ పొలంలోకి ప్రవేశించి పంట మొత్తాన్ని ట్రాక్టర్‌తో దున్ని పాడు చేశారని బోర్‌వెల్‌లో ఉన్న పైపులను తొలగించారని ఇదేమిటని ప్రశ్నిస్తే ఈ భూమి మీరు మాకు విక్రయించారు.మేము తీసుకుంటున్నామని అడ్డం వస్తే అంతు చూస్తామని బెదిరించినట్లు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వీరి ద్వారా తమకు ప్రాణహాని ఉన్నదని ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.
ఈ విషయమై గ్రామ సర్పంచ్ భర్త కమ్మదనం వెంకటేష్ గౌడ్‌ను వివర ణ కోరగా వీరు గతంలో ఈ భూమిని దండ మూరి సంస్థకు విక్రయించారని వారి వద్ద తాను ఖరీదు చేశానని తెలిపారు. తాను ఖరీదు చేసిన భూమిని తమకు స్వాధీనం చేయడం లేదని పైగా లేనిపోని ఆరోపణలు చేస్తూ తనను అప్రతిష్ట పాలు చేస్తున్నారని వివరించారు. వీరు గతంలో భూమి అమ్మిన విషయం గ్రామస్తులందరికీ తెలుసని గ్రామంలో నాలుగురు ముందు మాట్లాడలేక పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసి తమను వేధి స్తున్నారని ఆయన వివరించారు.వారు భూమిని విక్రయించిన దస్తావేజులు కూడా తమ వద్ద ఉన్నాయని వెంకటేష్ గౌడ్ తెలిపారు.

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

-కమ్యూనిటీ భవనాల భూమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
-మందిపాల్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చౌడపూర్ ఆగస్టు4,ప్రభాతవార్త :
నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, నూతంగా ఏర్పడ్డ చౌడపూర్ మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని మందిపాల్,చాకల్ పల్లి,కన్మన్ కల్వ గ్రామాలలో కమ్యూనిటీ భవనాల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కోప్పుల మహేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యఆరు.అదే విధంగా మందిపాల్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మందిపాల్ గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్,చాకల్‌పల్లి గ్రామంలో బిసి కమ్యూనిటీ హాల్, కన్మన్ కల్వ గ్రామంలో బిసి మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,ఎసిడిపి నిధుల ద్వారా 20లక్షల మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరసింహులు,మండల మర్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు,కుల్కచర్ల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజు,పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్,స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు తుప్పలి అశోక్ కుమార్,తాలుకా ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు దాసరి కరుణాకర్,మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్,మఠం రాజశేఖర్,ఎంపిటిసి ఎల్పటి శంకర్, మందిపాల్ సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్,వెంకటాపూర్ శంకర్, కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,మండల యువజన సంఘాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,యువకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

ఆపదలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :
ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని పీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ షాక్‌తో ఎల్గొండగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బూర్గుల యాదయ్య మృతి చెందడంతో గురువారం ఆయన పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం యాదయ్యకు ఉన్నందున ప్రమాద బీమా కింద రూ.2లక్షల ఆర్థిక సాయం పార్టీ అందజేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఎంతోసేవ చేసిన యాదయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర ఆంజనేయులుగౌడ్, ఆర్.శేఖర్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, యాదయ్య ఉన్నారు.

వైభవంగా మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

అన్నోజిగూడ శ్రీ మహాంకాళి విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొని అమ్మవారికి ఆక్షింతలు వేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి దంపతులు.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ మహాంకాళి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు గురువారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్యన వైభవంగా జరిగింది. శ్రీ గాయత్రీ పీఠం వ్యవస్థాపక మహర్షి శ్రీ తత్వానంద మహర్షి చేతుల మీదుగా అమ్మవారి విగ్ర ప్రతిష్ట పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి బలిహరణ మహా పూర్ణా హుతి హోమం, శాంతి హోమం జరిగాయి. హోమం పూజా కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి దంపతులు, మాజీ సింగిల్ విండో డైరక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి దంపతులు, కౌన్సిలర్ నల్లఎొల్లిలక్ష్మీ దంపతులు పాల్గొని పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ట పూజా కార్య క్రమం సందర్భంగా గోపు మారెడ్డి, ప్రదీప్ రెడ్డి, సాగర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయి రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బాల గోని చిన్నన ర్సింహులు గౌడ్, కేఎం. రెడ్డి, కొంతం రాంరెడ్డి, మండల కుమర్మి సంఘం అధ్యక్షుడు రాధారపు శ్రీశైలం, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కార్తీక్, వినయ్ రెడ్డి, రఘుపతి పంతులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దమ్మ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజల దృశ్యం

యాచారం, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండలంలోని నంది వనపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గంగాదేవి అమ్మవార్ల ప్రతిష్టా మహోత్సవం జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా గురువారం ఆలయంలో హోమాలు, అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు కొండూరు రామనాథం, బండి ఉమారాణి, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, మేకం శంకర్, తెలుగమళ్ల అనిత, అయ్యగారి శోభ, కార్యదర్శి శ్యాంసుం దర్‌రెడ్డి తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమి టీ సభ్యులు వి చ్చేసిన ముఖ్యఅతిథులు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ పాలకవర్గాన్ని పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్య లు ప్రశంసించారు.

తొలిమొట్టు.... భవిష్యత్‌లో ప్రగతికి మెట్టు : ఎంఈఓ

కొందుర్గు, ఆగస్టు 4, (ప్రభాతవార్త) : ప్రాథమిక స్థాయి తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామార్థ్యలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు భవిష్యత్‌లో ప్రగతికి మెట్టు అని ఎంఈఓ కృష్ణారెడ్డి అన్నారు. కొందుర్గు, చౌదరిగూడెం మండలాల్లో పౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్.ఎల్.ఎన్) తొలిమిట్టు నిర్వహిస్తున్న మొదటి దశ శిక్షణ తరగతుల్లో మంగళవారం ఎంఈఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వార వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని మెరుగు పర్చటానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారన్నారు. ఈ ఏడాది చదువు పూర్తయ్యేలోపు పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా వెనుకబడిన విద్యార్థులను సిద్ధం చేస్తారని ఎంఈఓ అన్నారు.

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తలకొండపల్లి ఆగస్టు4,ప్రభాతవార్త : ఆపదలో ఉన్నవారికి సిఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లికి చెందిన లబ్ధిదారులు తుడుం పెంటయ్య, పాపయ్యకు చౌదర్‌పల్లి సర్పంచ్ ద్యాసమోని చంద్రయ్య సమక్షంలో శ్రీనివాస్ యాదవ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలే శేఖర్,కాలే కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

రవిగౌడ్‌ను పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త రవి కుమార్ గౌడ్ బైక్ యాక్సిడెంట్ గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి మనోదైర్యం చెప్పారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆర్థిక సహాయం 5వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బన్నె వరుణ్,ఎమ్మె శివరాజ్,కర్ణాకర్ రెడ్డి,సిద్దమని రమేష్,వరికపుల గోవర్ధన్,ఎమ్మె మల్లేష్,కేశమోని కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

శంషాబాద్ ఆగస్టు4,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని శంషాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.తెలంగాణ వాల్మీకి బోయల సంఘాల ఐక్యకార్యాచరణ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఈవి రమణ బొగ్గు వెంకటేష్, సలేశ్వరం సురేష్,బోయ లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ...ద

విజయవంతంగా సీపీఐ జిల్లా మహాసభ

- జిల్లా కన్వీనర్‌గా విజయలక్ష్మిపండిత్ ఎన్నిక

సీపీఐ నూతన జిల్లా కార్యవర్గం.

తాండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :
భారత కమ్యూనిష్టు పార్టీ వికారాబాద్ జిల్లా 3వ మహాసభను తాండూరులో విజయవంతంగా నిర్వహించారు. గురువారం తాండూరులోని సమద్ ఫంక్షన్‌హాల్‌లో ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మిపండిత్ నేతృత్వంలో నిర్వహించిన మహాసభకు ముఖ్య అతిథిగా సిపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఇందనూర్ బషీర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా సీపీఐ కన్వీనర్‌గా బి.విజయలక్ష్మిపండిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిదంగా 15మందితో నూతన జిల్లా కౌన్సిల్‌ను నియమించారు. సభ్యులుగా ఇ.గోపాల్‌రెడ్డి, ఇందనూర్ బషీర్, పీర్ మహ్మద్, ఎం.వెంటకేష్, శరణప్ప, బుచ్చన్న, శ్రీనులాల్, శ్యాంసుందర్, అనంతయ్య, ఈ. నర్సింహ, భీరయ్య, బీ. నర్సింహ, నారాయణ, రాజులను కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా విజయలక్ష్మి పండిత్ ఎన్నిక కావడంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్ అభినందించారు.

ఎస్‌సి వర్గీకరణ చేయకపోతే బిజెపిపై యుద్ధమే

-ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్

ర్యాలీ నిర్వహిస్తున్న యంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు

పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:
ఎస్‌సి వర్గీకరణ వెంటనే చేయకపోతే బిజేపిపై ఇక యుద్ధమేనని యంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ హెచ్చరించారు. ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాటిచ్చి తప్పిన బిజేపి ప్రభుత్వ మొండి వైఖరీని నిరసిస్తు యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో బాబు జగ్‌జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్‌సి వర్గీకరణ చేస్తామని చెప్పిన ప్రధాని నరేంద్రమోడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పార్లమెంటులో బిల్లు పెట్టకపోవడం శోచనీయమని విమర్శించారు. ఎస్‌సి వర్గీకరణ జరిగితేనే ఎస్‌సి ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో మాదిగ, మాదిగ ఉపకులాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు బి.వెంకటేష్, యంఎస్‌ఎస్ మండల ఇంచార్జ్ స్వామి దాసు, యంఆర్‌పిఎస్ పెద్దేముల్ గ్రామకమిటి అధ్యక్షుడు కోడి క్రిష్ణ, మంబాపూర్ అధ్యక్షులు యం.శ్రీనివాస్, ఆయా గ్రామాల అధ్యక్షులు రవిందర్, ఎల్లెశం, నాయకులు నరసింహ, శివ,కిరన్, రత్నం, సాయి. దావిద్, సదానందం, లాజర్, రాజు, ప్రసాద్, గోపాల్,టీపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, కాంగ్రెస్ నాయకులు నర్సిములు, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

-రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



విద్యార్థులను సన్మానిస్తున్న శుభప్రద్‌పటేల్

యాలాల ఆగస్టు 4,ప్రభాతవార్త :
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాని రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులుశుభప్రద్ పటేల్ సూచించారు. గురువారం యాలాల మండలంలోని జుంటుపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించినఆయన పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సంధ్యారాణీ, నజియా, ప్రవీణ తదితరులను ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మంచి ఫలితాలు సాధించడం పట్ల ఆయనకొనియాడారు. విద్యార్థులు ప్రణాళికతో చదువుకొని రాణించాలని ఆయన కోరారు. 9వ తరగతిలో మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని శివానిని శుభప్రద్ పటేల్ అభినందించారు. తన జన్మ దినాన్ని పురస్కరించుకొని గిఫ్ట్ ఎ స్మైల్‌లో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుభప్రద్ పటేల్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కర్యాక్రమంలో హెచ్ఎం సతీష్, ఉప సర్పంచ్ శేఖర్, గ్రామస్తులు వెంకటప్ప, వెంకటయ్య, శాంతప్ప, లక్ష్మణాచారి, నరేందర్, రాములుగౌడు, వెంకట్ రాములు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

- డీఆర్‌డీఏ ఎపీడి నర్సిములు,

కోట్‌పల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త;
బ్యాంకు రుణాలు మహిళలు శ్రీనిధి ద్వారా మహిళ సమైఖ్య ద్వారా బ్యాంకు రుణాలు తీసుకోని సక్రమంగా కట్టాలని డీఆర్‌డీఏ ఎపీడి నర్సిములు అన్నారు గురువారం నాడు మండల కేంద్రంలోని మహిళ సమైఖ్య అద్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వంచారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. వికారాబాద్ జిల్లాలోనే కోట్‌పల్లి మండలం ఉత్తమ మండలంగా తీర్చిదిద్దడం అయిందన్నారు. ఇదే విధంగా ప్రతి మహిళలు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. మహిళ సమైఖ్యకు రూ.18 కోట్ల రూపాయాలు రుణాలు తీసుకోని సక్రంగా చెల్లించాలన్నారు. శ్రీనిధి ద్వారా రూ. 2.37 లక్షలు లోన్లు తీసుకోని సకక్రంగా చెల్లించాలని వారు పేర్కొన్నారు. అనంతరం పాత పాలక వర్గం తోలిగించి కోత్త పాలక వర్గం ఎంపీక చేశారు. ఇందులో మండల మహిళ సమైఖ్య అధ్యక్షురాలుగా మోత్కుపల్లి గ్రామానికి చెందిన సూరని నిర్మల, బార్వాద్ గ్రామానికి చెందిన శశీకళ, కార్యదర్శిగా, కోశధికారిగా షాలిబాయిలను ఎంపీక చేశారు, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, డీపీయం వీరయ్య, శ్రీనిధి ఆర్‌యం వేణు, ఎపీయం శీవయ్య, డీఎంజి సురేందర్, సీసీలు గణేష్, బీమ్లానాయక్, సంజీవరెడ్డి, సునీత, అంబూజ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు,

మండల మహిళ సమైఖ్య అద్వర్యంలో సన్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఏపీడి నర్సిములు,

అరకొర సమాచారంతో హాజరైన అధికార యంత్రాంగం

-ఎజెండా చదవడం వెళ్లడంపై సభ్యుల అసంతృప్తి

-సమన్వయంతో పనిచేస్తేనే ప్రజా సమస్యల పరిష్కారం : ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా

యాలాల ఆగస్టు 4,ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కారానికి వేధికైన మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు అరకొర సమాచారంతో హాజరవ్వడం సబబు కాదని యాలాల మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. మూడు మాసాకోసారి జరిగే సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు ఏకరువు పెట్టే చిన్న చిన్న సమస్యలను పరిస్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. లేదంటే సమేశానికి అర్థం లేకుండా పోతోందనిఎంపిపి ఆవేధన వ్యక్తం చేశారు. ఎంపిపి బాలేశ్వర్ గుప్తా అధ్యక్షతన గురువారం యాలాల మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు అరకొర సమాచారంతో హాజరుకావడం పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. అధికార యంత్రాంగం శాఖల వారిగా ఎజెండాలోని అంశాలను చదవడం, వెళ్లడం పరిపాటిగా మారింది. కొన్ని శాఖలు ఆర్‌టిసి, ఈజీఎస్, స్త్రీ శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం సంబంధించిన అధికారులు సమావేశానికి డుమ్మా కొడుతూ వారికి బదులు ఇతరులను పంపడం విమర్శలకు దారితీసింది. అటవీ మరికొన్ని శాఖల అధికారులకు సర్వసభ్య సమావేశం అంటే లెక్కేలేదు. ఏ ఒక్క సారి కూడా వీరు హాజరు కావడం లేదు. ఇక ఎంపిడిఒకు అభివృద్ధిపై కనీస అవగాహన లేకపోవడం పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తంగా యాలాల సర్వసభ్య

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాలేశ్వర్

సమావేశం కేవలం ఎజెండా చదవడానికే పరిమతం కావడం శోచనీయం. ప్రజల కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధుల కనీసం ఒక్క పించన్, రేషన్ కార్డులు ఇప్పించే దుస్థితి లేకపోవడం పట్ల సభ్యులు అసహనానికి కరణంగా మారింది. అంతకు ముందు మాజీ ఎంపిపి సమావేశం ముందు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా నీటిపారుదల, విద్యుత్తు, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులను నిలదీశారు. మాజీ ఎంపిపి అడిగిన పలుప్రజా సమస్యలకు ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమలడం వంతుగా మారింది. ఎజెండాలోనిఅంశాలను మాత్రమే చదవడం వెళ్లి పోవడం కాదని, సభ్యులు లేవనెత్తే ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కరణం ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది సర్పంచులు అధికారుల తీరుపై మండిపడ్డారు. మరీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ...అధికారులు ఆయా శాఖల వారిగా సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చే ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మంజూరైన పనులను పూర్తి చేసేలా ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. జిపి బిల్డింగ్‌ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమేష్, కో అప్షన్‌సభ్యుల సంఘం జిల్లా అధ్యఓలు అక్బర్‌బాబా, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎమ్మార్వో గోవిందమ్మ, ఎంపిడిఒ, పిఆర్‌డిఈఈ, ఇరిగేషన్ డిఈఈలు, ఎఇలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు సృష్టించిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

-వాహన యజమానులు అప్రమత్తంగా ఉండాలి

-శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి

శంషాబాద్ ఆగస్టు4,ప్రభాతవార్త :
వాహనాలకు సంబంధించిన నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను సృష్టించి వాహనాల యాజమానులను బురడీ కొట్టిస్తున్న ముఠాను మైలర్‌దేవ్ పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుండి 67 పాలసీలను ల్యాప్‌టాప్‌లను ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం శంషాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ డిసిపి ఆర్ జగదీశ్వర్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ పాతబస్తీలోని ఆసిఫ్ నగర్ మురాద్ నగర్‌కు చెందిన జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు అబ్దుల్ సమద్ ,మరో క్యాబ్ డ్రైవర్ కార్వాన్ సబ్జీ మండికి చెందిన మిరాజ్ రిజ్వాన్ బేగ్, కలిసి గత కొంతకాలంగా నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను సృష్టిస్తున్నారు. వాహనాలకు ఉండాల్సిన ఇన్సూరెన్స్ పాలసీలను తయారు చేస్తూ అమాయకులను మోసం చేస్తున్నారు. ఐసిఐసిఐ లొంబార్డ్, నిభాయ వర్డ్, బజాజ్ అలియాంజ్ డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఇఫ్కో టోక్యో జనరల్ ఏసికేవో ఇన్సూరెన్స్ కంపెనీలకు చెందిన ఫేక్ పాలసీలను తయారు చేసి 1200నుండి 1500 రూపాయలకు క్యాబ్ డ్రైవర్లకు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వల పని ఆరాంఘర్

వివరాలు వెల్లడిస్తున్న డిసిపి జగదీశ్వర్ రెడ్డి

చౌరస్తా సమీపంలోని పరివార్ దాబా వద్ద వీరిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 67 ఫేక్ పాలసీలను వీరు విక్రయించారు. వీరి వద్ద నుండి 6 లాప్‌ట్యాప్ మానిటర్, కిబోర్డ్, కలర్ ప్రింటర్ 2 సెల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఏసిసి గంగాధర్ మైలార్‌దేవ్‌పల్లి సిఐ నరసింహ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేందర్ గౌడ్, వీర్ రాజశేఖర్ రెడ్డి, కె.రోహిత్ ,ఆర్ విష్ణువర్ధన్ ,నరేష్, తదితరులను డిసిపి జగదీశ్వర్ రెడ్డి అభినందించారు. వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి మోసపోవద్దని సూచించారు. ఈ పాలసీలు ఒరిజినల్ పాలసీల మాదిరిగా ఉన్నప్పటికి ప్రమాదం జరిగిన సమయంలో వీరికి ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపారు.

డంపింగ్ యార్డును క్లీన్ చేయించిన అధికారులు

(వార్త కథనానికి స్పందన)

మొయినాబాద్ ఆగస్టు 4, ప్రభాతవార్త :
మొయినాబాద్ మండలంలోని డంపింగ్ యార్డ్ పై వార్త పేపర్‌లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు, ఈ సందర్భంగా మొయినాబాద్ పంచాయితీ అధికారులు మాట్లాడుతూ మొయినాబాద్ టౌన్ కావడంతో నివాసయోగులు ఎక్కువగా ఉండడం వల్ల రోజువారి తడిపోడి చెత్త ఎక్కువగా ఉంటుంది, కాని డంపింగ్‌యార్డ్‌కు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు జరుగుతున్నాయని తెలిపారు, 2011 జనాభా లెక్కల ప్రకారం మొయినాబాద్‌లో 2516 మంది ప్రజలు నివసిస్తున్నారు, పంచాయితీ కి నిధులు కూడ 2011 జనాభా ప్రకారమే వస్తున్నాయని, నిధులు కోరత, పంచాయితీ సిబ్బంది కోరత కూడ సమస్యలకు తావిస్తుందని తెలిపారు, ప్రస్తుతం మొయినాబాద్ టౌన్‌లో నివాసముంటున్నా జనాభా దాదాపు 10వేల పైచిలుకు నివసిస్తున్నారని, పెరిగిన జనాభా ప్రాతిపధికన నిధులు కేటాయించి సమస్య, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఈ మేరకు మొయినాబాద్ కు రేవేన్యూలేక పోవడం, గతంలో సురంగల్ గ్రామ పరిధిలోని పల్లే ప్రకృతి ప్రక్కన సర్వేనెం 120 లో 20 గుంటల స్థలాన్ని రెవెన్యూ అధికారులు చూపించారు, కాని ప్రభుత్వం నుండి అలాట్‌మెంట్ రాలేదని అఫిషల్‌గా అలాట్‌మెంట్ రాకపోవడంతో డంపింగ్ యార్డ్‌ను నివాస స్థలాలకు దూరంగా ఏర్పాటుచేయడానికి, డంపింగ్‌యార్డ్ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, వార్త పత్రికకు అధికారులు స్పందించినందుకుగాను ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చండి...

ధర్నాలో మాట్లాడుతున్న బోయశంకర్....

కొందుర్గు, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :
బోయలను (వాల్మీకిల)ను గిరిజన జాబితాలో చేర్చాలని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు బోయ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో చేర్చాలని గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వాల్మీకి బోయలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాల్మీకి బోయలు నిరుపేదలుగా సమాజంలో అట్టడుగు స్థాయిలో జీవిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. దేశంలోని పలు రాష్ట్రాలలో బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, తెలంగాణలో సైతం ఎస్టీ జాబితాలో వాల్మీకి బోయలను చేర్చాలని, హామీని నేరవేర్చకపోతే ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈధర్నాలో బోయ నర్సింలు నాయకులు చెన్నయ్య, శ్రీశైలం, బోయ వీరయ్య, బోయ శేఖర్, శ్రీహరి, హోటల్ వెంకటయ్య, వాల్మీకి యువకులు రాజేష్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సంఘీభావం....
వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ధర్నా చేస్తున్న శిబిరానికి బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోమర బండ శ్రీశైలం, యువమోర్చా నాయకులు యాదగిరి, పర్వతాపూర్ ఆశోక్‌లు చేరుకొని ధర్నాకు సంఘీభావం ప్రకటించారు.

వర్షాలకు కొట్టుకుపోయిన పంటలు

-ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :
షాబాద్ పహిల్వాన్ చెరువు కింద వేసిన వరి పంట బుధవారం కురిసిన వర్షాలకు కొట్టుకుపోయిందని తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈమేరకు వినతి పత్రాన్ని షాబాద్ డిప్యూటీ తహసీల్దార్‌కు గురువారం అందజేశారు. షాబాద్ పహిల్వాన్ చెరువు కింద సాగు చేసిన వరి పంట అతి వర్షానికి వరద నీటిలో కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి మడులకు గండ్లుపడి పూర్తిగా నాశనమయ్యాయన్నారు. అప్పులు చేసి సాగుచేసిన పంట నష్టపోవడంతో తమను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ గ్రామ రైతుల తదితరులు ఉన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

మేడ్చల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :
ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపినవివరాల ప్రకారం మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన శంకర్ మచ్చింద్ర (34) లారీ డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కంటైనర్ లారీ నడుపుతున్న అతను ఆ లారీలో లోడ్ తీసుకుని ముంబాయి నుంచి మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామశివారులో గల యూపీఎల్ కంపనీకి వచ్చాడు. కంపనీలో ఆ లారీకి కరంట్ వైరు తగిలింది. ఆ వైరును తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు లారీకి తాకడంతో కరంట్ షాక్ తగిలిఅతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న గాజీపూర్ వాగు

-రాకపోకలు నిలిచి తీవ్ర అవస్థలు పడుతున్న వాహనదారులు, ప్రజలు

ఉధృతంగా ప్రవహిస్తున్న గాజీపూర్ వాగు

పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త:
ఇటివల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం మద్యాహ్నం కురిసిన భారీ వర్షానికి గాజీపూర్ వాగు వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా నిర్మించిన వంతెన పనులు పూర్తి అయిన అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్షంతో ప్రారంభం కాలేకపోయింది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే లేరని ఏకరువు పెడుతున్నారు. ప్రతి రోజు కురుస్తున్న భారీ వర్షానికి గాజీపూర్ వాగు రావడంతో ప్రజలు ఇతర మార్గాలలో వెళ్ళవలసవస్తోంది, అంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా గాజీపూర్ బ్రిడ్జి పరిస్థితి తయారైంది. ప్రతి యేటా వర్షాకాలంలో గాజీపూర్ వాగు రావడంతో పెద్దేముల్-తాండూరు మార్గములో తీవ్ర అవస్థలు తప్పడంలేదు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు స్పందించి గాజీపూర్ వంతెనపై నుంచి రాకపోకలను సుగమం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

-సుమారు 15మందికిపై ప్రయాణికులకు గాయాలు

నందిగామ ఆగస్టు4,ప్రభాతవార్త :
షాద్‌నగర్ ఆర్టిసి డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్యాసింజర్ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో సుమారు పదిహేను మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. ఆర్టిసీ సిబ్బంది, ఆరోగ్యకేంద్రం ఎఎన్‌ఎం తెలిపిన సంఘటన వివరాలిల్లా ఉన్నాయి...బుధవారం సాయంత్రం షాద్‌నగర్ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాద్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో నందిగామ వద్ద నిర్మాణంలో ఉన్న రహదారి గోతులమాయంగా మారి జలమయం కావడంతో ఒక్కసారిగా బస్సు గాల్లోపైకి లెచి యథావిధిగా ఎగిసి పడింది. అప్పటికే ప్రమాదాన్ని పసిగట్టిన డ్రైవర్ సమయ స్ఫూర్తిగా వ్యవరించినట్లు తెలిపారు. సుమారు బస్సు ఎగిసి పడే క్రమంలో బస్సుల్లో ప్రయాణిస్తున్న సుమారు పదిహేను మందికిపైగా తలలకు, మోఖాలకు గాయాల బారిన పడినట్లు చెప్పారు. తీవ్ర గాయాలతో రక్త స్రావమైన ప్రయాణీకులను సత్వరమే స్పందిచంన కండక్టర్ డానియెట్ బాబు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమి చికిత్సలు చేయించారు. ఆసుపత్రిలో ఉన్న ఎఎన్‌ఎం వాణీ గాయపడ్డ ప్యాసింజర్లకు ప్రథమ చికిత్సలు యుద్ధప్రాదిపదికన నిర్వహించినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు వారు చెప్పారు. గాయపడ్డ ప్రయాణీకులకు సత్వర వైద్య సేవలు అందించిన ఆసుపత్రి ఎఎన్‌ఎంను, సమయ స్ఫూర్తిగా వ్యవహరించి ప్రాణాలు కాపాడిన డ్రైవర్, కండక్టర్ల సేవల పట్ల పలువురు అభినందించారు.

ఖబడ్దార్ రాజగోపాల్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

కోడంగల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై నోరు జారితే ఖబడ్దార్ అంటూ రాజ్‌గోపాల్ రెడ్డిని కోడంగల్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని కోట్లు సంపాదించుకొని పార్టీని మోసం చేశావని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధినేత్రి సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ విచారణ పేరుతో బిజెపి ప్రభుత్వం వికృత చేష్టలకు పాల్పడుతుంటే దేశం మొత్తం దీని వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ సమయంలో రాజగోపాల్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడి, అమిత్‌షా దగ్గరికివెళ్లి దోస్తాన్ చేయడం ముమ్మాటికీ తల్లి పాలు తాగి రొమ్మును తన్నడం లాంటిదేనని విమర్శించారు. అనేక అవకాశాలు ఉన్నా, ఉన్నత విలువల కోసం ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు కోసం ఆహర్నిషలు ప్రజా పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై ఇష్ట వచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి శ్రీనివాస్, ఆర్.ఆనంద్‌రెడ్డి, శంకర్‌నాయక్, తార్య నాయక్, డి.ప్రకాష్, సంజు, వెంకటప్ప, బలరాంనాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలను పరిశీలించిన ఎంపిడివో

కుర్మిద్ద గ్రామంలో పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి

యాచారం, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం ఎంపిడివో విజయలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను కాపాడాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, సకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ప్రజలకు సూచనలు చేశారు. మండలంలోని కుర్మిద్ద గ్రామంలో గ్రామ సర్పంచ్‌తో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో స్వయంగా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్